## క్లుప్తంగా

### 28న కౌన్సిల్ సమావేశం

రామచంద్రపురం: మున్సిపల్ కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ నందు ఈ నెల 28న సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

### వాకతిప్ప వీఆర్వోకు అరుదైన గుర్తింపు



విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఉమామహేశ్వరరావు

కపిలేశ్వరపురం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన వాకతిప్ప బీఎల్ఓ, వీఆర్వో గన్నవరపు ఉమా మహేశ్వరరావుకు ఉన్నతాధికారుల నుంచి ప్రశంస లందాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. వీఆర్వోను సర్పంచ్ కొరిపెల్ల వెంకటనాగ స్రవంతి, ఎంపీటీసీ సభ్యుడు కుంచె ప్రసన్న కుమార్, ప్రముఖులు అల్లూరి రామకృష్ణ చౌదరి, తహసీల్దార్ చిన్నారావు అభినందించారు.

### పాఠశాలకు స్టీలు ప్లేట్ల అందజేత


విద్యార్థులకు స్టీలు ప్లేట్లు అందజేస్తున్న దాతలు

కపిలేశ్వరపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ నెక్కంటి శ్రీరాంజీ కుమార్తె నెక్కంటి లక్ష్మీ సౌజన్య, మార్ని వీరేంద్ర దంపతులు ఆదివారం పాఠశాల విద్యార్థులకు స్టీలు ప్లేట్లు సమకూర్చారు. వీరేంద్ర పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. పాఠశాల పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టం అందజేశారు. ఆయా ఉపకరణాలను పాఠశాలలో హెచ్ఎం వంగా శ్రీనివాస్, విద్యార్థులకు అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నతంగా చదవడం ద్వారా మెరుగైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని వక్తలు అన్నారు. దాతలను హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

### వీఆర్వోకు సేవా పురస్కారం


కలెక్టర్ నుంచి సేవా పురస్కారం అందుకుంటున్న వీఆర్వో నాగేశ్వరరావు

రాయవరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ సేవా పురస్కారాన్ని మండలంలోని వెదురుపాక వీఆర్వో పైన నాగేశ్వరరావు ఆదివారం అందుకున్నారు. అమలాపురం బాలయోగి స్టేడియంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాల్లో జిల్లా కలెక్టరు డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని నాగేశ్వరరావు అందుకున్నారు.

### మద్యం మానేశారు.. బహుమతి పొందారు!


మద్యం మానేసిన వారికి నగదు అందిస్తున్న సర్పంచ్ మంగాదేవి, ఎంపీటీసీ సభ్యుడు సతీష్

రామచంద్రపురం రూరల్: 2023వ సంవత్సరం జనవరి 26న రామచంద్రపురం మండలం కాపవరం గ్రామ వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడు రెడ్నం సతీష్ ఒక వినూత్న ప్రకటన చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కాపవరం, తాడిపల్లి గ్రామాల్లో ఏడాది పాటు మద్యం మానేసిన వారికి ఏటా నగదు బహుమతి ఇస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తన పరిధిలోని కాపవరంలో మద్యం మానేసిన గీసాల సత్యనారాయణ, కొండాయపాలెపు శ్రీనివాసులకు గ్రామ సర్పంచ్ యనమదల మంగాదేవి చేతుల మీదుగా ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున సొమ్ము అందజేశారు.

### బాధితుడికి ఆర్థిక సాయం

రావులపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి చికిత్స కోసం స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు ఆదివారం రూ.16 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. స్థానికంగా హోటల్‌లో వంట మాస్టర్‌గా పని చేస్తున్న నంద్యాల జిల్లా కేంద్రంలోని టెక్కే గ్రామానికి చెందిన 21 ఏళ్ల బైలుపాటి పుల్లయ్య మూడు నెలల క్రితం క్యాన్సర్ బారిన పడ్డాడు. సంస్థ సభ్యులు రావులపాడులో పుల్లయ్య ఇంటికి వెళ్లి ఈ చెక్కును అందజేశారు.


రామచంద్రపురం తపాలా కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించిన పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కామేశ్వరరావు


కపిలేశ్వరపురం ఎంపీడీఓ కార్యాలయంలో మహనీయులకు నివాళి అర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ


గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎస్సై మోహన్ కుమార్


మండపేట మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, చైర్‌పర్సన్ దుర్గారాణి, కమిషనర్, కౌన్సిలర్లు

# ముువ్వన్నెల పతాక రెపరెపలు


ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో అఖిల


జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హరినారాయణ


ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు


కె.గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎస్సై జానీ బాషా, విద్యార్థులు

- వేడుకగా గణతంత్ర దినోత్సవం
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పతాకావిష్కరణ
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

రామచంద్రపురం: గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వేడుకలను పురస్కరించుకొని ఆర్డీఓ డి.అఖిల జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశాభివృద్ధికి త్రికరణ శుద్ధిగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువతరం భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగి ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. స్థానిక కోర్టుల ప్రాంగణంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎం హరినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజామ్ శారద, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి మురళీమోహన్, వెంకటరమణ, సాయిప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డిఎస్ఎస్ శర్మ, పలివెల సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ వద్ద ఉపాధ్యక్షులు శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ ప్రారంభించారు. న్యాయమూర్తులతో పాటు 150 మంది న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వైద్య పరీక్షలను చేయించుకున్నారు. రాజమండ్రి కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కే.సత్యవాణి, జూనియర్స్ ప్రతినిధి పిల్లా పృథ్వీ తదితర జూనియర్ సీనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఓ అయ్యప్ప నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ప్రధాన తపాలా కార్యాలయం వద్ద రామచంద్రపురం సబ్ డివిజినల్ పోస్టల్ అధికారి కామేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హెడ్‌పోస్టు మాస్టర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, రాంబాబు, గౌరీశంకర్, వెంకట రమణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. ముచ్చుమిల్లి రోడ్డులోని బెతస్థా దివ్యాంగుల ఆశ్రమంలో పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్సై నాగేశ్వరరావు, ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. పట్టణంలోని మున్సిపల్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కె.గంగవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సచివాయాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, హెచ్ఎంల ఆధ్వర్యంలో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ పాఠశాలల వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయా గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించారు. కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్. శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మృత్యుంజయరావు జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సై జానీ భాష, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, విద్యా సంస్థల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కడలి పద్మజ్యోతి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, జెడ్పీటీసీ సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంఈఓ మానుపూడి శ్రీనివాస్, ఈఓపీఆర్డీ ఎస్. సెలత్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం పార్వతి జెండా ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ వి.మాధురి, ఆర్ఐ వాసంశెట్టి సత్యప్రసాద్, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, వీఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎం. లక్ష్మణ్ జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని సర్పంచ్‌లు ఆయా గ్రామ సచివాలయాల వద్ద జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పతావిష్కరణ చేశారు.

కాజులూరు: మండలంలోని గ్రామాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు స్వీట్లు పంచి పెట్టారు. గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం పి సుశీలామణి జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎంపీపీ మాత భారతి, జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు తదితరులు గౌరవ వందనం సమర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జే రాంబాబు, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దార్ జీఆర్ ఠాగూర్, గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం మోహన్ కుమార్‌లు ముువ్వన్నెల జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. గొల్లపాలెంలో ఎన్‌సీసీ క్యాడెట్లు చేసిన కవాతు, పలు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మండపేట: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వైభవంగా సాగిన వేడుకల్లో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టీవీ రంగారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తేజేశ్వరరావు, ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యుడు కామన ప్రభాకరరావుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి దేశభక్తిని చాటిచెప్పారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాయవరం: మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయాల వద్ద జరిగిన వేడుకల్లో భాగంగా ఎంపీడీవో కీర్తి స్పందన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ నౌడు వెంకటరమణ, తహసీల్దారు ఐపీ.శెట్టి తదితరులు పాల్గొన్నారు. వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాయవరం పోలీస్టేషన్‌లో ఎస్సై సురేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

కపిలేశ్వరపురం: స్వాతంత్ర్యోద్యమ లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని 19 గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీడీఓ కె.రత్నకుమారి, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. కపిలేశ్వరపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు శీలం భాస్కరరావు, గొల్లపల్లి సోనియా, పాఠశాల హెచ్ఎం వి.శ్రీనివాస్, పీఎంసీ చైర్మన్ కొప్పిశెట్టి సతీష్, మాజీ వైస్ ఎంపీపీ నెక్కంటి శ్రీరాంజీ ప్రసంగించారు.

# విశిష్ట సేవలకు గుర్తింపు




కలెక్టర్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకుంటున్న ఆర్డీవో అఖిల, సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు, వైద్యుడు ఎస్ ప్రవీణ్ కుమార్, ఏఈ వెంకట రమణ, వాకతిప్ప పీహెచ్‌సీ వైద్యుడు చంద్రమౌళి, డీఈ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మెహెర్‌బాబా, రూరల్ సీఐ దొరరాజు, మున్సిపల్ ఆర్ఐ అందే శ్రీనివాస్, మున్సిపల్ ఆర్ఐ-2 ఉప్పల శ్రీనివాస్, నేలటూరు లైన్ మన్ గొడవర్తి సురేష్, కపిలేశ్వరం లైన్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌బాబు, రామచంద్రపురం జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం, రామచంద్రపురం ఎంవీఐ ఆర్.రాజేంద్రప్రసాద్, ద్రాక్షారామ పీఏసీఎస్ సీఈఓ పెంకే సత్యనారాయణ

- పలువురు అధికారులకు సేవా అవార్డులు
- గణతంత్ర వేడుకల్లో అందజేసిన కలెక్టర్

రామచంద్రపురం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులకు ఉత్తమ సేవా అవార్డులను అమలాపురంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ అందజేశారు. ఉత్తమ రెవెన్యూ డివిజనల్ అధికారిగా డి అఖిల కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, సబ్ రిజిస్ట్రార్ టీ శ్రీనివాస్, ఏపీఈపీడీసీఎల్ ఏఈ వెంకట రమణ, హెడ్ కానిస్టేబుల్ కే వీరబాబులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. వీరిని పట్టణ ప్రముఖులు, అధికారులు అభినందించారు.

మండపేట: విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన మండపేట అధికారులకు సేవా పురస్కారాలు లభించాయి. ప్రజలకు వీరు చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం గణతంత్ర వేడుకల వేళ ఉత్తమ అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు. అమలాపురంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు వీరందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. మున్సిపల్ డీఈ కే శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మెహెర్‌బాబా, రూరల్ సీఐ పీ దొరరాజు, మున్సిపల్, రెవెన్యూ ఆర్ఐలు అందే జయనాగ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్‌లు వేడుకలకు హాజరై కలెక్టర్ మహేష్ కుమార్, ఎంపీ గంటి హరీష్ మాధుర్‌ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వీరికి అవార్డులు రావడం పట్ల ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణిలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి


పడమర ఖండ్రికలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కపిలేశ్వరపురం: సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ సాధనలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించనున్న 'వేయి గొంతులు.. లక్ష డప్పులు' కార్యక్రమాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో పడమర ఖండ్రికలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిప్పర సంపతరావు, కాతేటి సాహెబ్, తాతపూడి శుభాకర్, పలివెల మధు, పలివెల సుబ్బారావు, జేజుబాబు, లాజరు తదితరులు మాట్లాడుతూ చలో హైదరాబాద్‌కు వేల సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

# భళారే.. బాలికా!


ఐస్ క్రీం స్పూన్లపై విద్యార్థులు గీచిన మహనీయుల చిత్రాలు


గీచిన చిత్రాలతో విద్యార్థినులు

కపిలేశ్వరపురం: ఐస్ క్రీం స్పూన్లపై మహనీయుల చిత్ర పటాలను గీచి వినూత్న రీతిలో నివాళి అర్పించారు అంగర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు. రిపబ్లిక్ డేను పురస్కరించుకొని పాఠశాల డ్రాయింగ్ మాస్టారు వెంకటేష్ పర్యవేక్షణలో విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి దేశ భక్తిని చాటుకున్నారు. కలర్ పెన్సిళ్లతో గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, ఝాన్సీలక్ష్మీ బాయ్, సర్వేపల్లి రాధాకృష్ణన్, అంబేడ్కర్ చిత్రపటాలను చిత్రీకరించారు. విద్యార్థినులు నందిని, సత్యశ్రీ, శృతి, లావణ్య, హారిక, హేమ మణిలను హెచ్ఎం అంగర రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీరామారెడ్డి సేవలు మరువలేనివి


డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ తదితరులు

కాజులూరు: నిబద్ధత కలిగిన కార్యకర్తగా వైఎస్సార్ సీపీ అభివృద్ధికి డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి చేసిన సేవలను పార్టీ ఎన్నటికీ మరువలేదని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. తీర్థయాత్రలకు వెళ్లి అరుణాచలంలో గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, గొల్లపాలెం పీఏసీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి సంతాప సభ ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామారెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఓ వైపు పార్టీ అభివృద్ధికి పాటు పడుతూనే మరోవైపు వైద్యునిగా గొల్లపాలెం పరిసర గ్రామాల ప్రజలకు డాక్టర్ శ్రీరామారెడ్డి విశేష సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ జొన్నకూటి పద్మజా వెంకటేశ్వర్రావు, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పెద్దిరెడ్డి వెంకట రమణ, మాత మురళి, పితాని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.